ప్రజాశక్తి

శనివారం 14 జూన్ 2025

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

చేపల వేటకు వేళాయె..!

◆ విరామ సమయం ముగియడంతో సిద్ధమైన మత్స్యకారులు

◆ అర్హులందరికీ 'భరోసా' ఇవ్వని కూటమి ప్రభుత్వం ◆ నిధుల విడుదలలో జాప్యం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ తీర మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు సిద్ధమయ్యారు. 61 రోజుల విరామం తర్వాత వలలను సిద్ధం చేసుకుని జీవనోపాధి కోసం కడలి మీదకు బోట్లతో పయనమవుతున్నారు. అయితే వేట విరామ సమయంలో వారి కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా ఉండే 'మత్స్యకార భరోసా' ఈసారీ అందరికీ దక్కలేదు. ఆ మొత్తం కోసం వారు ఎదురుచూస్తున్నారు.

చేపల సంతానోత్పత్తి కోసం తమిళనాడు, బంగాళాఖాతం తూర్పు తీరంలో ప్రతి ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 రాత్రి వరకూ చేపల వేట నిషేధం అమలులో ఉండే విషయం తెలిసిందే. ఎపి అంతటా మత్స్యకారులు క్రమశిక్షణగా ఈ నిషేధ సమయాన్ని పాటిస్తూ వస్తున్నారు. ఈ కాలంలో మెకనైజ్డ్ బోట్లు, ట్రాలర్ల నియంత్రణ బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఈ వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు గత ప్రభుత్వ హయాంలో రూ.10 వేలు చొప్పున భరోసా ఇవ్వగా కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంచింది. ఆ మొత్తాన్ని గత ఏడాది

వేటకు సిద్ధమైన బోట్లు

ఇవ్వలేదు. ఈ ఏడాది విషయానికొస్తే ఈ నిధుల మంజూరులో జాప్యం కొనసాగుతోంది. విశాఖ మత్స్యకారుల్లో కొంతమందికి జమ కావడం, ఇంకొంతమందికి కాకపోవడం కనిపిస్తోంది.

భరోసా ఎంత రావాలి? ఎంత విడుదలైంది?

విశాఖ జిల్లాలో చేపల బోట్లు 2195 ద్వారా వేట సాగుతోంది. ఫిషింగ్ హార్బర్ నుంచే 1500 వరకూ బోట్లు సముద్రంలోకి వెళ్లి వస్తుండగా భీమిలి ప్రాంతం నుంచి 500 వరకూ ఉన్నాయి. మత్స్యకార కుటుంబాలు భరోసాకు అర్హులుగా ప్రభుత్వం 12138 మందిని గుర్తించింది. వీరికి రావాల్సిన మొత్తం రూ.24 కోట్లా 27 లక్షలా రూ.60 వేలు. కాగా ఇప్పటివరకూ 10665 మందికి మిగతా 2లో..

నిరసన తెలుపుతున్న విశాఖ డెయిరీ మహిళా కార్మికులు, సిఐటియు నాయకులు

అన్యాయంగా విధుల నుంచి నిలిపేస్తారా ?

విశాఖ డెయిరీ కార్మికుల ఉధృత నిరసన

ప్రజాశక్తి - గాజువాక : అకారణంగా 450 మంది కాంట్రాక్టు కార్మికులను విశాఖ డెయిరీ యాజమాన్యం విధుల నుంచి నిలిపివేయడం పట్ల కార్మికులు భగ్గుమన్నారు. వారంతా శుక్రవారం డెయిరీ గేటు వద్ద, అక్కిరెడ్డిపాలెం వద్ద నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ తమను విధుల్లోకి తీసుకోకపోతే కదిలేది లేదని స్పష్టం చేశారు. చావనైనా చస్తాంగానీ పట్టువదిలేది లేదన్నారు. తాము ఏ తప్పూ చేయకున్నా విధుల నుంచి నిలిపివేశారని మండిపడ్డారు. 15 నుంచి 20 సంవత్సరాలు సర్వీసున్న తమకు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయాలు లేవన్నారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు మృగ్యమయ్యాయన్నారు. తాము గతంలో పోరాడినప్పుడు పర్మినెంట్ చేస్తామని చెప్పి నేడు దొడ్డిదారిన వేరే వారిని నియమించాలని చూస్తున్నారన్నారు. డెయిరీలో ఉన్న హెచ్ఆర్ అధికారి చిట్టిబాబు ఇదంతా చేస్తున్నారని దుయ్యబట్టారు.

పోరాటాన్ని ఉధృతం చేస్తాం : సిహెచ్.నర్సింగరావు

విశాఖ డెయిరీ కార్మికులను విధుల్లోకి తీసుకుని వారి సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. కార్మికుల నిరసననుద్దేశించి ఆయన మాట్లాడుతూ సమ్మె చేసే హక్కు, సమస్యలపై మిగతా 2లో..

భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

▶ వార్త మెయిన్‌లో..

'తల్లికి వందనం' వెంటనే విడుదల చేయాలి

▶ వార్త 5లో..

నకిలీ పోలీసుల అరెస్ట్

▶ వార్త 3లో..

ఫార్మా సిటీలో నిరసన ర్యాలీ చేపట్టిన నాయకులు

ఎస్ఎస్ ఫార్మా ప్రమాదంపై

సమగ్ర విచారణ చేయాలి

సిఐటియు ఆధ్వర్యాన నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ ఫార్మసిటీలో ఎస్ఎస్ ఫార్మాలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో నిరసన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఫార్మాసిటీలో వరస ప్రమాదాలకు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే మిగతా 2లో..

యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

తీర ప్రాంతాలను సందర్శించిన ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు విశాఖ జాతీయ ఆతిథ్య నగరంగా ఎంపిక కావడంతో నగరంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ అధికారులతో కలిసి సమగ్ర క్షేత్ర పరిశీలన, సమీక్షా సమావేశాలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేష్ కోటెచా, ఎపి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి.కృష్ణబాబు నేతృత్వంలో అధికారులు రుషికొండ బీచ్, ఆర్‌కె బీచ్, ఆంధ్ర యూనివర్సిటీ, గీతం విశ్వవిద్యాలయం వంటి ప్రధాన వేదికలను సందర్శించారు. ఆయుష్ జాయింట్ సెక్రటరీ మోనాలిసా దాష్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, విఎంఆర్‌డిఎ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

కార్యక్రమంలో యోగా ప్రదర్శనల తోపాటు సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సమీక్షలో అంతర్‌శాఖల సమన్వయం, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతుల సిద్ధత, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. విశాఖలో ఐదు లక్షల మందితో ఒకేసారి యోగా విన్యాసాలు జరుగనున్నట్టు అధికారులు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో రాష్ట్ర నోడల్ అధికారి మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

చేపల వేటకు వేళాయె..!

రూ.21 కోట్లు 37 లక్షలు డిపాజిట్ అయ్యింది. 666 మంది మత్స్యకారుల ఆధార్ లింక్‌లు సరిగ్గా లేకపోవడం, బ్యాంకు లింకేజీలు, పేపర్లను సిద్ధం చేసుకోవడంలో తలెత్తిన లోపాలతో అర్హులైనప్పటికీ భరోసా నిధులు జమ కాలేదు. వీరు గాకుండా 787 నాన్ ప్రోసెస్ జాబితాలో ఉన్నారు. విశాఖ జిల్లా మత్స్యశాఖ అధికారుల వివరాల ప్రకారం వీరిని కూడా త్వరలో ప్రోసెస్ చేసే అవకాశం ఉంది. దరఖాస్తు చేసిన వారిలో అనర్హులుగా 855 మందిని గుర్తించినట్లు మత్స్యశాఖ జెడి 'ప్రజాశక్తి'కి తెలిపారు. అంటే 12138 మందిలో 10 వేల మంది వరకే నిధులు ప్రభుత్వం నుంచి డిపాజిట్ అయ్యాయి. ఇవి కూడా పూర్తిగా మత్స్యకారుల అకౌంట్లలో ఇంకా పడలేదు.

ఎస్ఎస్ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి

కారణమని పేర్కొన్నారు. కనీసం ఆక్సిజన్ కూడా అందుబాటులో యాజమాన్యాలు ఉంచడం లేదన్నారు. ఎస్ఎస్ ఫార్మాలో జరిగిన ప్రమాదం వెంటనే వైద్య సహాయం అంది ఉంటే కార్మికులు బతికి ఉండేవారని పేర్కొన్నారు. జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణతో పాటు యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని ఫార్మా పరిశ్రమల్లో హెల్త్ కేర్ సెంటర్‌లో ఆక్సిజన్ ఉండేలా చర్యలు చేపట్టాలని, ఫార్మా పరిశ్రమల్లో భద్రత ఆడిట్ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుమ్మాల సింహాచలం, ప్రసాద్, లోవరాజు, శ్రీను, రమణ, కార్మికులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : పరవాడ ఫార్మసిటీలో ఎస్ఎస్ ఫార్మాలో గురువారం జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. ప్రమాదాలకు గల కారణాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచుతున్నాయని మండిపడ్డారు.

అన్యాయంగా విధుల నుంచి నిలిపేస్తారా ?

ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. అంతమాత్రాన కార్మికుల డ్యూటీలను ఆపడానికి వీల్లేదన్నారు. విశాఖ డెయిరీ యాజమాన్యం కుట్రలను పోరాటాలతో తిప్పికొడతామన్నారు. డెయిరీలో బిఎంఎస్ యూనియన్ నాయకులు రిషి కుమార్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించి కార్మికులకు ద్రోహం చేయడానికి చూస్తున్నారన్నారు. కార్మికులెవరూ భయపడాల్సిన అవసరం లేదని, తప్పకుండా విజయం సాధిస్తామని నర్సింగరావు భరోసానిచ్చారు. విశాఖ డెయిరీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.రాంబాబు మాట్లాడుతూ మూడు రోజుల నుంచి డెయిరీ యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. సిఐటియు నాయకులు ఎన్.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎ.లోకేష్, రమణ, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

ఎమ్‌టి.కృష్ణబాబు ఎయు కన్వెన్షన్ హాలు సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమన్వయం వహించి యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

వైద్యశాఖ బదిలీల్లో అన్యాయం

విశాఖ కలెక్టరేట్ : వైద్య ఆరోగ్యశాఖ బదిలీల ప్రక్రియలో పాడేరు ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న గిరిజన మహిళ ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, దీనిని సరిచేసి న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి శోభన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వైద్యవిభాగంలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఐదు సంవత్సరాలు దాటి పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలను ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు. జోన్ -1 పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఒకే వేదికలో ఆన్ లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్‌ను కోరామన్నారు. ఇదే వినతిపత్రాన్ని స్పెషల్ చీఫ్ సెక్రటేర్‌కు పోస్టల్ ద్వారా పంపడం జరిగిందన్నారు. జోన్ -1 ప్రక్రియ అందరికీ ఒకేలా జరగాలి ఉండగా రీజనల్ డైరెక్టర్ పాడేరు ఏజెన్సీలో పనిచేస్తున్న మహిళా గిరిజన ఉద్యోగులను విడగొట్టి వేరే జాబితా తయారు చేశారన్నారు. ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న గిరిజన మహిళలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంధ్య, సుగుణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

15న మోకాళ్ల సమస్యలపై విశాఖలో సదస్సు

ఎంవిపి కాలనీ : ఉత్తరాంధ్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్, కిమ్స్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన మోకాళ్ల సమస్యలపై సదస్సు నిర్వహించనున్నట్టు కెజిహెచ్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి, ఆంధ్రా వైద్యకళాశాల అధ్యాపకుడు డాక్టర్ శివానంద తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం బ్రోచర్ విడుదల చేశారు. వివిధ కారణాల వల్ల మోకాళ్లలో గాయాలై లోపలి భాగంలో ఉండే మెనిస్కస్, లిగమెంట్లు టేర్ సమస్యలతో పాటు దీర్ఘకాలంలో మోకాళ్లు త్వరగా అరిగిపోవటం, రోడ్డు ప్రమాదాలు, క్రీడల్లో అయ్యే గాయాలు, ఇంట్లో జారిపడడం వల్ల కలిగే మోకాళ్ళ సమస్యలపై వైద్యులకు, సామాన్య ప్రజలకు అవగాహన కల్పించేందుకు విశాఖపట్నంలోని కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఫోర్ పాయింట్స్ బై షెరటాన్ హోటల్లో ఒక రోజు సదస్సు నిర్వహిస్తున్నారు. ఉత్తరాంధ్ర ఆర్థోస్కోపిక్ అసోసియేషన్, వైజాగ్ ఆర్థోస్కోపిక్ అసోసియేషన్ సహకారంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. సదస్సుకు ఉత్తరాంధ్రవ్యాప్తంగా ఉన్న 150 మంది ఆర్థోపెడిక్ వైద్యులు హాజరవుతున్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ గొల్లంగి, డాక్టర్ ఆర్.రాజేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన అవసరం

మాట్లాడుతున్న వాణి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నేతత్వంలోని దేశవ్యాప్త ప్రజారోగ్య చొరవలో భాగంగా 'కాంకర్ హెచ్‌పివి అండ్ క్యాన్సర్ కాన్‌క్లేవ్ 2025'ను విశాఖలోని హోటల్ నోవాటల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి మాట్లాడుతూ హెచ్‌పివి వ్యాక్సిన్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. విదేశాల్లో ఈ వ్యాక్సిన్‌పై అవగాహన ఉందని, మనదేశంలో ఇంకా అంత ఆదరణ లభించలేదన్నారు. ముఖ్యంగా తొమ్మిదేళ్లు నిండిన బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని, తొమ్మిదేళ్ళ నుంచి పాతిక సంవత్సరాల వరకు హెచ్‌పివి వ్యాక్సిన్ మంచి ప్రభావంతో పనిచేస్తుందన్నారు. హెచ్‌పివి కేవలం గర్భాశయ క్యాన్సర్‌కు మాత్రమే పరిమితం కాదని, వల్వా, యోని, పాయువు, పురుషాంగం, ఒరోఫారింక్స్ క్యాన్సర్‌లతో కూడా సంబంధం కలిగి ఉంటుందన్నారు. ఇది పురుషులు మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేస్తుందన్నారు. 15 నుండి 25 సంవత్సరాల మధ్య హెచ్‌పివి ఇన్ఫెక్షన్ గరిష్టంగా ఉన్నందున, ముందస్తు అవగాహన సకాలంలో నివారణచర్యలు చాలా అవసరం అన్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న సరసమైన హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో, హెచ్‌పీవీ సంబంధిత క్యాన్సర్‌ల నుండి ప్రతివ్యక్తిని రక్షించుకోగలమని చెప్పారు. ఐసిఐ /ఐఎఆర్‌సి ఇన్ఫర్మేషన్ సెంటర్ డేటా ప్రకారం భారతదేశం ఏటా 1.23 లక్షలకు పైగా కొత్త గర్భాశయ క్యాన్సర్ కేసులు, 77,000 కంటే ఎక్కువ సంబంధిత మరణాలను నివేదిస్తోందన్నారు.

కార్య క్రమం లో వైద్య నిపుణులు నికిత హాస్పిటల్ డైరెక్టర్ అండ్ చీఫ్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ సునందరాణి గుత్తా, ఆంధ్ర మెడికల్ కాలేజీ, కింగ్ జార్జ్ హాస్పిటల్ ప్రసూతి అండ్ గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రెడ్ల విద్యా రామ, మెడికోవర్ హాస్పిటల్ చీఫ్ నియోనాటాలజిస్ట్, విజయనగరం విమ్స్ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి సునీల్‌కిషోర్ మానెమ్, నియోనాటాలజీలో ఫెలోషిప్, మదర్లీ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్‌లో నియోనాటాలజిస్ట్ పీడియాట్రిషియన్ డాక్టర్ బుద్ధమురళి సంతోష్ ప్రసంగించారు.

జివిఎంసి ప్రధాన ఇంజినీర్‌గా

పల్లంరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : మహావిశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన ఇంజనీరుగా జి.వి.పల్లంరాజు శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. మే 31న జివిఎంసి ప్రధాన ఇంజనీర్‌గా ఉన్న పి.శివప్రసాదరాజు ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న జి.వి.పల్లంరాజును పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్ఎసి) జివిఎంసి ప్రధాన ఇంజనీర్‌గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌బాబు నియమించారు.

బాధ్యతలు చేపట్టిన పల్లంరాజు

పాల వెంకట అప్పలరాజును అరెస్ట్ చేయాలి

నిరసన తెలుపుతున్న నాయకులు, బాధితులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాంనగర్ ఏరియాలో మహిళల నుండి ఇళ్లు నిర్మిస్తామని చెప్పి రూ.3 కోట్లు కాజేసి పరారీలో ఉన్న పాల వెంకట అప్పలరాజును వెంటనే అరెస్ట్ చేయాలని, హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేయరాదని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.రాజు డిమాండ్ చేశారు. శనివారం రాంపురంలోని వెంకట అప్పలరాజు ఇంటి వద్ద నుంచి మోసపోయిన మహిళలు, వారి కుటుంబ సభ్యులతో పాల అప్పలరాజు ఫోటోకు చెప్పులు దండవేసి, జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. కార్యక్రమంలో బాధితురాలు బలగా రమణమ్మ, సిఐటియు జగదాంబ జూన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'తల్లికి వందనం'లో

రూ.2 వేలు కోత దారుణం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తల్లికి వందనం పథకాన్ని ప్రకటించి గత ఏడాది అమలు చేయకుండా ఎగ్గొట్టిన చంద్రబాబు ప్రభుత్వం, ఈ ఏడాది పథకం అమలు చేస్తున్నామని చెప్పి, ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వాల్సి ఉండగా, రూ.2 వేలుకోత పెట్టారని వైసిపి దక్షిణ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు. రకరకాల అభ్యంతరాలతో చాలామందికి ఈ పథకాన్ని వర్తింపు చేయలేదని ఆరోపించారు.

శుక్రవారం ఆశీలుమెట్ట కార్యాలయంలో వాలంటరీగా పనిచేసిన మౌలాలి పంజా నూర్జహాన్ పిల్లల స్కూలు ఫీజు నిమిత్తం తన సొంత నిధులు రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, కొత్తగా ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదు సరి కదా ఉన్న వాలంటరీ ఉద్యోగాలను తొలగించి యువతను రోడ్డును పడేసారన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వంపై యువత తిరగబడ నున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ దక్షిణ నాయకులు,సత్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్.,

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి.నెం., ABC - CS/006/2015

H .O.: ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521225, Ph: 0866-6650307

BO: ABC-CS, Flat No. F1, HSR Enclave, Opp. Union Bank of India, Main Road, Akkayyapalem, Visakhapatnam - 530016. Ph: 0891 - 2561655

ఈ ప్రకటనలోని వారి తాలుకు దిగువ ఉదహరించిన స్థిరాస్థిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై, సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీ కు తెలియపరచవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1	Sri. Nadiminti. Seeta Rama Rao. GLNo: 904278, S/o. Sri. Nadiminti Raja Gopala Sastry. Cell :9849994122/8897883929. D. NO:50-27-17, Near NRI Hospital TPT Colony, Seethammadhara Visakhapatnam.530013.	The property in an extent of 720 Sq. Yards of Vacant site by way of Conveyance Deed vide G.O.Ms. No.303, Dt. 05.09.2018 (under provisions of Govt., of AP MA & UD, Act 5 of 2016) in Survey Nos. 44-15D, 44-18B & 44-19B, LP. No:55/2022/GOL-2/SAB, Plot. No.30, Near Girls School for Fisherman, Gollalapalem (V), Sabbavaram (M) Anakapalli District. Value Rs. 66.24 Lakhs

Visakhapatnam
Dt. 13-06-2025

Branch Manager,
SRINIVASA RAO TATA 9281029463/9848141269

మహారాజశ్రీ విశాఖపట్నం ఫ్యామిలీ జడ్జి కమ్ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

F.C.O.P. 854/2024

బిట్వీన్
కొనపర్తి శ్రీనివాసరావు ...పిటీషనర్
అండ్
శ్రీమతి కొనపర్తి శ్రీలక్ష్మి ...రెస్పాండెంటు

నోటీసు

టు
రెస్పాండెంట్:
శ్రీమతి కొనపర్తి శ్రీలక్ష్మి,
W/o. కొనపర్తి శ్రీనివాసరావు,
హిందు, వయస్సు: 43 సం॥లు,
నివాసం: డోర్ నెం.45-10-23,
జగ్గారావు బ్రిడ్జి, గొల్లలపాలెం,
అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

పైనెంబరు పిటీషన్‌లో పైతెలిపిన పిటీషనర్ గారు మీపై విడాకుల కొరకు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు కోర్టుద్వారా పంపిన నోటీసులు మీరు అందుకొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీచేసి యున్నారు. కావున పైపిటీషన్‌లో మీ హాజరు కొరకు **తేది. 03-07-2025**న వాయిదా అయివున్నది. ఆ దినమున మీరు ఉ॥గం॥10.30ని॥లకు స్వయంగాగానీ, వకీలు ద్వారా గాని పైతెలిపిన శ్రీ కోర్టులో హాజరై మీఆక్షేపణలను తెలియజేసుకొనవలెను. లేనియెడల పైపిటీషన్‌లో మీకుఎటువంటి ఆక్షేపణలు లేవనిభావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(By order of the Hon'ble Court)
INJETY DIVYA DAS
Advocate
Visakhapatnam. **Cell: 81212 12444**

దావా నోటీసు

మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియర్ సివిలు జడ్జివారి కోర్టులో

O.S. 153 of 2017

Between :
Dr. Veeravalli Vidhya Sundar ....Plaintiff
And :
Yerninti Krishna others ....Defendants
To
Ejji Tarakeswara Rao, S/o Late Venkata Rao, Business, Door No. 50-51-1, Seethammadhara, Visakhapatnam - 13.

పై నెంబరులో యిందలి వాది తే17-4-2013దీ క్రయపురోణిని పురస్కరించుకొని వాదిగారి పేరున రిజిష్టరీ క్రయచీటీ చేయవలసినదిగా కోరుచూ పై నెంబరు దావాను మీపై దాఖలు చేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల పై కోర్టువారి ఎదుట **తే 25-6-2025దీని ఉదయం 10-30 గంటల**కు స్వయముగా కాని వకీలు ద్వారా గాని, హాజరు కావలసినదిగా యిందుమూలముగా తెలియచేయడమైనది. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానము జరుగునని కూడా తెలిచేయడమైనది.

By Order of the Court

పిలకా శేషాద్రి
వాది తరుపు అడ్వకేటు,
విజయనగరం,
సెల్: 9866478843

మెగా డిఎస్‌సి పరీక్షకు
95.85 శాతం హాజరు

ప్రజాశక్తి- ఆరిలోవ : ఉపాధ్యాయ నియామక మెగా డిఎస్‌సి 2025లో భాగంగా శుక్రవారం నిర్వహించిన పరీక్షకు 95.85 శాతం అభ్యర్థులు హాజరైనట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఉదయం 5, మధ్యాహ్నం 8 కేంద్రాల్లో మొత్తం 4,151 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 3,979 పరీక్ష రాశారని, 95.85 శాతం హాజరు నమోదైందన్నారు. తాను ఒకటి, ఫ్లైయింగ్ స్క్వాడ్ నాలుగు పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేశామన్నారు.

16న రాయితీపై వరి విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి- పద్మనాభం: ఖరీఫ్ సీజన్‌లో వరి విత్తనాల పంపిణీని ఈనెల 16న రైతులకు పద్మనాభంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారన్లి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బొడ్డేపల్లి విజయప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మనాభం గ్రామంలోని జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న పొలంలో ఏరువాక విత్తనం వేసే కార్యక్రమాన్ని చేపడతారన్నారు. రైతులు వచ్చి రాయితీ వరివిత్తనాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఏరువాక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

కేంద్రీకృత బోధన అవసరం

ప్రజాశక్తి- ములగాడ: సాంప్రదాయక ఉపన్యాస పద్ధతిలో కాకుండా, విద్యార్థి కేంద్రీకృత బోధనా పద్ధతులపై అధ్యాపకులు దృష్టి పెట్టాలని విద్యావేత్త యోగేష్ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో రెండు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపులో మాట్లాడుతూ, అధ్యాపకులు సమాచారాన్ని ఇవ్వడంపై కాకుండా విద్యార్థిని ఉత్తేజపరిచే బోధనా పద్ధతులను అనుసరిచాలని కోరారు. చర్చలు, వాదప్రతివాదాలు, క్విజ్, సెమినార్ల తదితర విధానాల ద్వారా విద్యార్థులను తరగతి గదిలో క్రియాశీలకం చేయాలన్నారు. ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కేస్లిన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సిస్టర్ జానీస్ వివిధ అంశాలపై వివరించారు పోక్సోచట్టంపై ఎన్‌సిసి జిల్లాప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి వివరించారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.

హెచ్ఎంగా జ్యోతి

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి మధురానగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా సింగంపల్లి నాగ జ్యోతికుమారి శుక్రవారం ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుని, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన గుణాత్మక విద్యను అందించడానికి కృషిచేస్తామన్నారు.

కార్మిక వ్యతిరేక వైఖరిపై సమ్మెకు సిద్ధం

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నేత

ప్రజాశక్తి- ములగాడ : ఎపిఎస్ఆర్‌టిసి విజయనగరం జోన్ పరిధిలోని సమస్యలపై జోనల్ కౌన్సిల్ సమావేశంలో యాజమాన్య వైఖరి, కార్మిక వ్యతిరేక విధానాలపై జోనల్ సమ్మెకు సిద్ధమని ఆర్‌టిసి ఎన్ఎంయు నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు ఇప్పటికే లేబర్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశామన్నారు. సమ్మె సన్నద్ధతలో భాగంగా కార్మికులను చైతన్యపరచడానికి శుక్రవారం గాజువాక డిపో వద్ద యూనియన్ డిపో కార్యదర్శి . పిళ్ళా శంకరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహ్ణించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి పివి.వి.మోహన్, రాష్ట్ర కార్యదర్శి జిఆర్ రావు, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిఎస్.మూర్తి, పిళ్ళా. శంకరరావు,విజయనగరం జోనల్ మాజీ కార్యదర్శి ఎంవిఆర్ మూర్తి, డివిజనల్ ప్రెసిడెంట్ విఎస్ఆర్ మూర్తి, గాజువాక డిపో అధ్యక్షులు పి.సన్యాసిరావు, సిసిఎస్ ప్రతినిధులు, గాజువాక డిపో కార్మికులు పాల్గొన్నారు.

పుస్తకాలు సరే...షూస్ ఏవీ?

- బూట్లు లేకుండానే విద్యామిత్ర కిట్లు పంపిణీ
- ఒట్టి కాళ్లతో పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు
- తక్షణ పంపిణీకి చర్యలు చేపట్టాలని వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : పాఠశాలలు పున్ణప్రారంభం అయ్యే నాటికి పాఠ్యపుస్తకాలు, వర్క్,నోట్ బుక్స్‌తో పాటు యూనిఫామ్, బెల్టులు, షూలు, సాక్సులు అందజేస్తామని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం విదితమే. అయితే ఒకటో తరగతి నుంచి 10 వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్‌ను పాఠశాలలకు చేర్చారు. ఆయా తరగతులకు మొత్తంగా 8014 పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ పుస్తకాలు, బెల్టులు, స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి టెన్త్ వరకు బాలురకు బెల్టులు, ఒకటో తరగతి నుంచి 5 వ తరగతి వరకు బాలికలకు బెల్టులు పంపిణీ చేశారు. ప్రస్తుతం విద్యార్థులకు వాటిని పాఠశాలల్లో క్రమంగా అందజేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫామ్, బెల్టులు, స్కూల్ బ్యాగ్‌లను సకాలంలో అందజేయడాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. అయితే సకాలంలో షూలు, సాక్సులు ఇంకా ఇవ్వకపోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. విద్యాసంవత్సరం నాటికి వాటిని అందజేస్తామన్న ప్రభుత్వంగానీ, అధికారులుగానీ, వాటి విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువమంది పేద వారంటే అతిశయోక్తి కాదు. ఇక్కడి విద్యార్థులకు కార్పొరేట్ విద్యాలయాలు, ప్రయివేటుపాఠశాలలకు ధీటుగా ఉండేలా చేస్తామన్న ప్రభుత్వం తదనుగుణంగా ముందస్తు ప్రణాళికలు చేసుకోకపోవడం సరికాదని అంటున్నారు.

విద్యాసంవత్సరం ప్రారంభమై,విద్యామిత్ర కిట్టు కూడా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఒక ఉన్నత పాఠశాలను ప్రజాశక్తి విలేకరి సందర్శించగాఎక్కువ మంది విద్యార్థినీ విద్యార్థులు చెప్పులు లేకుండా పాఠశాలకు వచ్చారు. ప్రభుత్వం ఇస్తుందనే నిర్లిప్తతో, లేకుంటే కొనుక్కునే స్తోమత లేదోగానీ ,వారందరూ అలా ఉండడం కనిపించింది. దీనిపై ప్రభుత్వం స్పందించి,వెంటనే అన్ని పాఠశాలల విద్యార్థులకు బూట్లుతోపాటుపూర్తిస్థాయిలో షాక్స్‌లు పంపిణీకి తక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

కాలికి చెప్పులు లేకుండా ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థినులు

జివిఎంసి, మండలంలో 22 ఉన్నత పాఠశాలలు, 9 యు పి పాఠశాలలు, 67 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి .పాఠశాలల హేతు బద్ధీ కరణ లో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న సెకెండ్ వార్డు యుపి పాఠశాలను ప్రాథమిక పాఠశాలగాను, జివిఎంసి నాల్గో వార్డు చిన ఉప్పాడ యుపి పాఠశాలను,హైస్కూల్‌గాను మారాయి.

బొడ్డపాలెంలో ఆర్‌ఒ వాటర్ ప్లాంట్

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం గ్రామంలో దివిస్ సంస్థ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఆర్ఒ మినరల్ వాటర్ ప్లాంట్‌ను స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 'స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించే లక్ష్యంతో దివిస్ సంస్థ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఇప్పటికే పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఆర్ఒ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణ, నీటికొరత తీర్చడమే లక్ష్యంగా ఆర్ఒ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్న దివీస్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచర్ల శ్రీను, ఎంపిటిసి పడాల అప్పలనాయుడు, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కాకర వెంకటరమణ, మాజీ ఎంపిటిసి రాము పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్ల ప్రదానం

సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో దివీస్ జిఎంలు

ప్రజాశక్తి- తగరపువలస : భీమిలి మండలం, చిప్పాడ దివీస్ సంస్థ అధ్వర్యంలో వత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందిన 140 మందికి శుక్రవారం సంస్థ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు సర్టిఫికెట్లు అందజేశారు. జనరల్ మేనేజర్ ఎంఎస్ఎన్ రావు సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్, ఎ.శ్రీనివాస్, పి శేఖర్‌బాబు, కె నరసింహారావు, బిందు శిరీష పాల్గొన్నారు

కొందరికే.. అరకొరగా..!

• 'తల్లికి వందనం'పై పలువురి పెదవి విరుపు!

ప్రజాశక్తి-గోపాలపట్నం : కూటిమి ప్రభుత్వం ఎన్నికల హామిల్లో సూపర్ సిక్స్ పథకల్లో ఒకటైన తల్లికి వందనం పథకం కొందరికే వర్తించిందని కొంత మంది వినియోగదారులు వాపోతున్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్నే కూటిమి ప్రభుత్వం అనుసరించిందని చెపుతున్నారు. కుటుంబంలో నాలుగు చక్రాలు వాహనం ఉన్నా. అలాగే విద్యుత్ వినియోగం సగటున 300 యూనిట్లు కంటే ఎక్కువుగా ఉన్నారని,. గ్రామీణ ప్రాంతాల్లో మెట్ట భూమి 10 ఎకరాలు కంటే ఎక్కువు ఉన్నా, కుటుంబంలో ఆదాయపు పన్ను చెల్లించినవారు ఉన్న, సరైన ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేనందున వీరిని అనర్హులుగా ప్రకటించి, ఈ పథకాన్ని పథకం వర్తింపచేయలేదు. విద్యుత్ బిల్లు సగటు మధ్యతరగతి ఇంట్లో 300 యూనిట్లు వేసవిలో దాటిపోతుందని, దానిని ప్రమాణకంగా తీసుకొని పథకం అపేయడం సరికాదని లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. అలాగే ప్రతి విద్యార్థికి రూ.15వేలు ఖాతల్లో వేయాల్సింది రూ.13వేలు మాత్రమే వేశారని చెపుతున్నారు. మిగిలిన రూ.రెండు వేలను పాఠశాల అభివృద్ధి నిధి కింద ఉపయోగిస్తారని ప్రభుత్వం పేర్కొంటుంది. ఇదిలా ఉండగాకొంత మంది లబ్ధిదారులకు తల్లికి వందనం వారి బ్యాంక్ ఖాతాల్లో జమకాలేదు. రాని వారు ఉన్న లోపాలను సరిచేసుకుని దరఖాస్తు చేసుకుంటే పథకాన్ని వర్తింపజేస్తామని అంటున్న ప్రభుత్వం ,దీనికి వచ్చేనెల ఐదోతేదీ నాటికి తుది జాబితా ఖరారౌతుందని చెబుతున్నారు.

నేరాలు ఘోరాలు

భార్యపై హత్యాయత్నం
- కత్తితో దాడి చేసిన భర్త

ప్రజాశక్తి-దేవరాపల్లి : భార్యపై భర్త కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.... దేవరాపల్లి రామాలయం వీధిలో నివసిస్తున్న కోన రాము తాపీ మేస్త్రిగా పని చేస్తున్నాడు. రాముకు 16 ఏళ్ల క్రితం దేవితో వివాహమైంది. దంపతులు మధ్య ఇటీవల తరచూ గొడవలు జరగ్గా, కుటుంబ పెద్దల జోక్యంతో సద్దుమణిగింది. గురువారం రాత్రి ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం రేగగా, అనంతరం భార్య దేవి గదిలో నిద్రించగా, ఇంటి వరండాలో పడుకున్న రాము తెల్లవారుజామున కత్తితో భార్య దేవిపై దాడికి దిగాడు. ఒక్కసారిగా మేల్కొన్న దేవి ప్రాణాలకు తెగించి కత్తి దాడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసింది. ఈ ప్రయత్నంలో ఆమె ఎడమ చేతి వేళ్లు తెగిపోగా, మెడ, కాళ్లు, పొట్ట భాగాల్లో తీవ్రంగా గాయాలయ్యాయి. రక్తపు మడుగులో పడి ఉన్న ఆమె తన సోదరుడు కృష్ణకు ఫోన్ చేసింది. వెంటనే అక్కడికి చేరుకున్న కృష్ణ 108 వాహనంలో ఆమెను కె.కోటపాడు సిహెచ్‌సికి తరలించి, ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖపట్న కేజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం దేవి పరిస్థితి స్థిరంగా ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు బాధితురాలి వాంగ్మూలం తీసుకొని రాముపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నిందితుడు రాము ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ప్రత్యేక పోలీస్ బృందాలతో గాలింపు చేపడుతున్నట్లు స్థానిక ఎస్ఐ టి.మల్లేశ్వరరావు తెలిపారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి -ఆనందపురం: వివాహిత అదృశ్యంపై ఆనందపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలివి. మండలంలోని గొట్టిపల్లి కల్లాలుకు చెందిన తొరోతు రవి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్. ఆరిలోవ చెందిన పిన్నింటి దేవికతో పదేళ్ల క్రితం వివాహం కాగా, వారికి ఇద్దరు బాబులు ఉన్నారు. ఈనెల 13న తన మామ ఆదిబాబుతో కలిసి దేవిక ఆనందపురం వెళ్లింది. బ్యాంకు పనిపై ఆదిబాబు వెళ్లగా, టైలర్ దగ్గరకు వెళ్లొస్తాననిదేవిక చెప్పింది. మామ దగ్గర ఫోను తీసుకెళ్లిన దేవిక, తన భర్తకు కాల్‌చేసి, టైలర్‌కు రూ.వెయ్యి ఇవ్వాలని, ఫోనుపే చేసి ఇవ్వాలని చెప్పింది. తర్వాత కనిపించలేదు. అందిన ఫిర్యాదుమేరకు సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో హెచ్‌సి ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ పోలీసుల అరెస్ట్

ప్రజాశక్తి- పెందుర్తి : ప్రేమజంటలే లక్ష్యంగా బెదిరింపులకు పాల్పడుతూ, వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ పోలీసులను అరెస్ట్ చేసినట్లు పెందుర్తి సిఐ కెవి.సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ గతంలో ఐదో బెటాలియన్‌లో పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేసిన శివప్రసాద్, మరో వ్యక్తి నగర శివారులో దారి కాచి ప్రేమజంటలను బెదిరించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. వారి వద్ద డబ్బులు లేకుంటే ఆన్‌లైన్‌లో తమ అకౌంట్లకు డబ్బులు జమచేసుకుంటూ దందాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ క్రమంలో అడవివరం, శొంఠ్యాం రోడ్డులోని ఎస్ఆర్ పురం గ్రామం వద్ద ఒక ప్రేమ జంట నుండి రూ.5 వేలను ఫోన్‌పే చేయించుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం గురువారం సరిపల్లి చెక్‌పోస్ట్ వద్ద నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. . అనుచిత ప్రవర్తన వల్ల శివప్రసాద్‌ను 2019లో పోలీసు విధుల నుంచి తొలగించారని, అతనిపై పలు పోలీస్ స్టేషన్లలో 15 కేసులు ఉన్నాయని సీఐ సతీష్ కుమార్ తెలిపారు.

మంటలు రేగి కారు దగ్ధం

ప్రజాశక్తి -గాజువాక : షీలానగర్ జాతీయ రహదారిపై కియా కారులో శుక్రవారం రాత్రి ఒక్కసారి మంటలు చెలరేగాయి, కారులోని వారు వెంటనే అప్రమత్తం కావడంతో ప్రాణనష్టం తప్పింది. దీనికి సంబంధించిన వివరాలివి.

ఎన్ఎడి కొత్త రోడ్ నుంచి ఉమ్మలాడ వెళ్తుండగా కారులో వెళ తుండగా, షీలానగర్ సిగ్నల్ పాయింట్ వద్దకు వచ్చేసరికి కారు ఇంజన్ నుంచి పొగలు రావడం గమనించిన వాహన యజమాని ప్రభాకర్ వెంటనే అప్రమత్తమై తనతో పాటు తన కూతురును కారు నుంచి దింపి, దూరంగా వెళ్లిపోయారు. తర్వాత కారు దగ్ధమైనా, వారికి పెద్దప్రమాదమే తప్పింది. ఆటోనగర్ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను అదుపు చేసేసరికి కారు పూర్తిగా దగ్ధమైంది. అయితే ప్రాణనష్టం లేకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

సిఐటియు మండల కమిటీ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నేత మూర్తి

ప్రజాశక్తి- పద్మనాభం : సిఐటియు మండల కమిటీ ఎన్నిక శుక్రవారం స్థానికంగా జరిగింది. విఐఎల సంఘం ప్రతినిధి ఎస్.భారతి అధ్యక్షతన సిఐటియు భీమిలి డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి ఆధ్వర్యంలో తొలుత సమావేశం నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షునిగా ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శిగా సీతాదేవి, ఉపాధ్యక్షులుగా కంచమ్మ, సహాయ కార్యదర్శిగా ఎస్.రాము, కోశాధికారిగా ఎం.అప్పారావులతోపాటు 16 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగున్నరేళ్లుగా చేస్తున్న కుట్రలను పోరాటాలతో సిఐటియు అడ్డుకుందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో సంఘం అఖిలభారత మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ నెల 29న తగరపువలసలో జరిగే సిఐటియు డివిజన్ మహాసభలో, వచ్చే నెల 9న అఖిలభారత సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రవ్వ నర్సింగరావు, శ్రీదేవి, కుమారి, ఎండిఎం, అంగన్వాడీ, ఆశాలు, విఐఎలు, క్వారీ, ఇతర పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు.

నేడు 154 కేంద్రాల్లో మాస్ యోగా

ప్రజాశక్తి-ఆనందపురం : యోగాంధ్రలో భాగంగా మండలంలోని 154 కేంద్రాల్లో శనివారం మాస్ యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ డాక్టర్ వి జానకి తెలిపారు.ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు..అన్ని సచివాలయాల్లో యోగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలకు యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ శిక్షణలు అందిస్తున్నామన్నారు. శుక్రవారం చందక ఎంపియుపి స్కూల్ వద్ద యోగా ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి రఘునాథ్‌బాబు పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- వేపగుంట : సింహాద్రి అప్పన్నను శుక్రవారం ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ. హరిహరనాథ శర్మ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఎఇఒ వాడ్రేవు రమణమూర్తి పర్యవేక్షణాధికారి జివివిఎస్‌కె. ప్రసాద్, ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం, అంతరాలయంలో ప్రత్యేక పూజలు, బేడామండప ప్రదక్షిణ అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. స్వామి శేషవస్త్రాన్ని,చిత్రపటం, తీర్థప్రసాదాలను ఎఇఒ రమణమూర్తి అందజేశారు.

గాంధీనగర్‌లో 'అంగన్వాడీ పిలుస్తోంది'

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 51వ వార్డు గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 'మన ఊరు మన అంగన్వాడీ' కార్యక్రమాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రవేశాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. అంగన్వాడీల్లో అందిస్తున్న నర్సరీ నుంచి యుకెజి వరకు విద్యాబోధన, ఆటపాటలతో సేవలు, పౌష్టికాహారంపై వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మౌలాబీబీ, ఎంఎస్‌కె వరలక్ష్మి, ఎఎన్ఎం ప్రవంతి పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని చందక గ్రామంలో సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. స్వామికి నూతన వస్త్రాలంకరణ చేసి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అర్చకులు చామర్తి చిట్టి జగదీష్, చందక గ్రామ పెద్దలు, మహిళలు, రామాలయ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

అస్తవ్యస్త సేవలతో అవస్థలు

- గంభీరం ఆర్‌టిఎ కార్యాలయంలో ప్రజల తిప్పలు
- విద్యుత్, సాంకేతిక సమస్యలతో సాగని పనులు
- అధికారుల నిర్లక్ష్యంపై వాహనదారుల ఆవేదన

ప్రజాశక్తి- ఆనందపురం : మండలం గంభీరం ప్రాంతీయ రవాణాశాఖాధికారి కార్యాలయంలో అస్తవ్యస్త సేవలతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు వంటి కీలక సేవలకు ముందుగా స్లాట్ బుక్ చేసుకున్నా, ఇక్కడి అధికారుల నిర్లక్ష్యంతో పాటు సర్వర్ సమస్యలు, విద్యుత్ అంతరాయం వంటి సాంకేతిక కారణాలతో పనులు జరగక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు.

స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత కార్యాలయానికి వచ్చిన వాహన దారులకు సర్వర్ల మొరాయింపు, విద్యుత్ సమస్యతో పని జరగని స్థితిలో, సంబంధిత అధికారులను అడిగితే సరైన సమాధానం చెప్పకపోగా, 'మాధవధార వెళ్లండి' అంటూ నిర్లక్ష్యంగా చెప్పి చేతులెత్తేయడంపై వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక రోజుకు 60 నుంచి 70 మందికి స్లాట్లు ఇచ్చినప్పటికీ, కేవలం 10 మందికి మాత్రమే వాహన పరీక్షలు, ఇతర సేవలు అందిస్తుండడంతో, మిగిలిన వారు వెనుదిరిగి పోక తప్పడం లేదని, అంతేకాక మళ్లీ స్లాట్లు బుక్‌చేసుకోక తప్పడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఆర్‌టిఎ కార్యాలయం వద్ద బారులు దీరిన వాహనదారులు

ఈ నేపథ్యంలో వాహనదారులకు మెరుగైన, సంతృప్తికర సేవలు అందించేందుకు గంభీరం ఆర్‌టిఎ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఇతర ప్రజాసేవలను పారదర్శకంగా నిర్వహించాలని, ఇక్కడి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నతాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని కోరుతున్నారు. వాహనదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గంభీరంలోని ఆర్‌టిఎ కార్యాలయ సేవలపై ఉన్నతాధికారులు నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు.

నేడు గ్రంథాలయ పునర్వికాస వేదిక

మేధో మథన సదస్సు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 14న శనివారం ఉదయం 10.30 గంటలకు విశాఖ పౌరగ్రంథాలయంలో రాష్ట్రస్థాయి ఉద్యమంలో భాగంగా మేధో మథన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 'ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయాల దశ, దిశ - ప్రజల కర్తవ్యం' అంశంపై మేధావుల అభిప్రాయాలను, సూచనలనూ క్రోడీకరించి ప్రభుత్వం, ప్రజల దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రలో తొలిగా శనివారం విశాఖపట్నంలో సదస్సు జరుగుతుందన్నారు.

ద్రవిడ వర్సిటీ పూర్వ విసి ప్రొఫెసర్ కెఎస్.చలం అధ్యక్షత వహించే కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ, అంబేద్కర్ వర్సిటీల పూర్వవిసి ఆచార్య హెచ్.లజపతిరాయ్, దామోదరం సంజీవయ్య లా వర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. సత్యనారాయణ, విక్రమ సింహపురి వర్సిటీ పూర్వ విసి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆచార్య సుదర్శన్ రొక్కం, ఆదికవి నన్నయ్య వర్సిటీ పూర్వ విసి ప్రొఫెసర్ ముర్రు ముత్యాలనాయుడు, విశ్రాంత డిజిపి అత్తిలి సుధాకరరావు, ప్రజాశక్తి బుక్ హౌస్ సంపాదకులు ఎంవిఎస్ శర్మ, సాహితీ వేత్తలు గంటేడ గౌరునాయుడు, జర్నలిస్టు నల్లి ధర్మారావు తదితర మేధావులు పాల్గొంటారు. వేదిక విశాఖ జిల్లా కన్వీనర్ బసు పోతన, అరసం విశాఖ జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, కార్టూనిస్ట్, రచయిత హరివెంకట రమణ, వేదిక శ్రీకాకుళం కన్వీనర్ బుడుమూరు సూర్యారావు, విజయనగరం కన్వీనర్ రత్నాల బాలకృష్ణ సభను నిర్వహిస్తారన్నారు.

రక్తదానంతో ఆరోగ్యం, ఆనందం

ర్యాలీని ప్రారంభిస్తున్న విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు

విమ్స్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

ప్రజాశక్తి - అరిలోవ : ఆరునెలలకోసారి రక్తదానం చేయటం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేశామన్న సంతృప్తితోపాటు వ్యక్తిగతంగా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చునని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా శుక్రవారం విమ్స్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఆస్పత్రి సిబ్బంది నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీముగింపులో డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం అందక అనేకమంది ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక్క యూనిట్ రక్తంతో ఆపదలో ఉన్న ముగ్గురి ప్రాణాలను రక్షించవచ్చన్నారు. విమ్స్ ఆస్పత్రిలో ఆరు నెలలుగా బ్లడ్ బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఇప్పటివరకు ఎనిమిది రక్తదాన శిబిరాలను నిర్వహించగా 542 యూనిట్ల రక్తాన్ని సేకరించామన్నారు. త్వరలో రక్తహీనతతో బాధపడుతున్న తలసేమియా రోగులకు విమ్స్ ఆస్పత్రిలో ప్రత్యేక వార్డును ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానంపై అవగాహనకు పోస్టర్లను ఆవిష్కరించారు కార్యక్రమంలో విమ్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలుకండి

ఆనందపురం: రక్తదానంతో ప్రాణదాతలు కావాలని ఒఎన్‌జి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ దళాయి పిలుపునిచ్చారు. ఈనెల 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, 2021లో స్థాపించిన తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 49 రక్తదాన శిబిరాలు విజయవంతంగా నిర్వహించి, అనేకమంది రోగుల ప్రాణాలను కాపాడామన్నారు. రక్తం అందక ఒక్క ప్రాణం కూడా పోకూడదన్న ఉద్దేశంతో ఫౌండేషన్ అనేక కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిరంతరం నిర్వహిస్తోందన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలు పోగొట్టి, వారికి అవగాహన, చైతన్యం కల్పించేందుకు ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. యువత సేవాభావంతో రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

సోలార్ రూఫ్‌టాప్‌తో

విద్యుత్ బిల్లుల ఆదా

కరపత్రాల ఆవిష్కరిస్తున్న ఎడిఇ పార్థసారథి

ప్రజాశక్తి -గాజువాక : ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా ప్రతిఒక్కరూ సోలార్ రూఫ్ టాప్‌ను నిర్మించుకొని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవాలని ఎపిఇపిడిసిఎల్ ఎడిఇ పార్థసారథి సూచించారు. శుక్రవారం 72వ వార్డు చైతన్య నగర్ గౌతమబుద్ధ గ్రంథాలయ సమావేశమందిరంలో వార్డు కార్పొరేటర్ ఎజె స్టాలిన్ అధ్యక్షతన సోలార్ రూఫ్ టాప్‌పై గృహయజమానులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఇ పార్థసారథి మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం రాయితీ అందజేస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. సంస్థ ఎఇఇ రామకృష్ణ, వార్డు టిడిపి అధ్యక్షులు ఎ.లక్ష్మణరావు, ఎస్‌వి. సుబ్బా రావు, వెంకటేశ్వరరావు, గడసాల అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా కోన తాతారావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -గాజువాక : జిల్లా సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్, జనసేన పిఎసి సభ్యులు కోన తాతారావు వేడుకలు శుక్రవారం ఘనంగా పలువురు అధికారులు, రాజకీయ నేతలు, పలుసంఘాల ప్రతినిధులు తాతారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గాజువాక ఏపి టెక్నికల్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాతారావుకు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కరణం కనకారావు, ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకటరమణ, సహాయ కార్యదర్శి ఎస్ఎస్ఎస్ఆర్. రమణ, ఆర్‌టి.నాయుడు, గిరి,బాలు, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన 85వ వార్డు కూటమి నేతలు

డిసిసిబి చైర్మన్, జనసేన గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోన తాతారావు జన్మదిన సందర్భంగా ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, 85వ వార్డు జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్, టిడిపి నాయకులు కొర్రయి జగదీష్, బండారు చందు రమేష్, పలక అచ్యుత్, విందుల నాగేంద్ర, ఎం శివ జనసేన నేతలు పట్టా పైడి రత్నం, గుర్రం గోవింద, పామల వసంతరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజారంజక సుపరిపాలన సాగిస్తోందన్నారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పినవారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

తాతారావుకు శుభాకాంక్షలు చెబుతున్న టెక్నికల్ ఇన్స్టిట్యూట్ ఓనర్స్

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంపై

శ్వేతపత్రం విడుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో పారిశ్రామిక, వ్యవసాయ, నీటిపారుదల, ఉపాధి కల్పన, విద్య, వైద్య రంగాలు, మౌలిక సదుపాయాల కల్పనలో సాధించిన అభివృద్ధిని నియోజకవర్గాల వారీగా శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు తెలియజేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక దొడ్డి రామునాయుడు కార్మిక కర్షక నిలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ ప్రకటనలు తప్ప ఏడాది పాలనలో జిల్లాకు కొత్తగా వచ్చిన పరిశ్రమలు ఏమీ లేవన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఏడాది కాలంలో ఏయే పరిశ్రమలకు ఎంత భూమి, ఏ ధరకు కేటాయించారు? ఎన్ని కోట్ల విలువైన రాయితీలు, పన్ను మినహాయింపులు ఇచ్చారో? ప్రస్తుతం వాటి స్థితిపై శ్వేతపత్రం ద్వారా ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలు కల్పించకుండా, నక్కపల్లి, ఎన్ఎఓబి నిర్వాసితుల పరిహారం, పునరావాస సమస్య పరిష్కరించకుండా, మేజర్లకు ప్యాకేజీ చెల్లించకుండా పరిశ్రమలకు భూములు కేటాయింపుపైనే ప్రభుత్వ దృష్టంతా వుందని విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించకపోగా, గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో వచ్చే సీజన్ నాటికి క్రషింగ్ నిలిపివేసే కుట్రలో ప్రభుత్వం వుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు ఎప్పటిలోగా పూర్తి

సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, నాయకులు శంకరరావు, గనిశెట్టి, శ్రీరామ్

చేస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. తాండవ, పెద్దేరు, కోనాం, రైవాడ జలాశయాల ఆయకట్టును స్థిరీకరించేందుకు నిధులు విడుదల చేయకుండా, రైవాడ జలాశయం ఎగువ భాగాన పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీకి అనుమతి ఇచ్చి ఆయకట్టును దెబ్బతీసే చర్యలకు దిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

నాన్‌షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చి, మైదాన ప్రాంత గిరిజనులకు నర్సీపట్నం కేంద్రంగా ప్రత్యేక ఐటిడిఎ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతాల్లో గిరిజనుల భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, తాగునీరు, విద్య, వైద్యం, రహదారుల సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో అత్యవసర శస్త్ర చికిత్సలు జరిగేలా సూపర్ స్పెషాలిటీ విభాగాలు, నక్కపల్లి సిహెచ్‌సిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం సకాలంలో అందించేలా ఎన్టీఆర్ ఆస్పత్రిని తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. తీరప్రాంత మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినకుండా కాలుష్య పరిశ్రమల వ్యర్థాలను శుద్ధిచేసే వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న పరవాడ మండలం తాడి, ముత్యాలమ్మపాలెం గ్రామాలను తరలించి, పునరావాసం కల్పించాలని కోరారు. కనీస వేతనాలు, కార్మిక చట్టాలను అమలు చేయని కంపెనీలను బ్లాక్‌లిస్టులో పెట్టి రాయితీలను రద్దు చేయాలని, ఎపిఐఐసి నుంచి భూములు పొంది పరిశ్రమలు నెలకొల్పని యజమానుల నుంచి భూములను వెనక్కి తీసుకొని రైతులకు పంపిణీ చేయాలని కోరారు. ప్రతిపాదిత పూడిమడక ఫిషింగ్ హార్బర్, నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద ఫిష్ ల్యాండ్ సెంటర్ నిర్మాణం వెంటనే చేపట్టాలన్నారు. అనకాపల్లి నుండి మాడుగుల, నర్సీపట్నం రోడ్లను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని, అనకాపల్లి నగరం నడిబొడ్డులో ఉన్న డంపింగ్‌యార్డును తరలించాలని కోరారు. జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం ద్వారా వైద్య సేవలు ప్రారంభించాలన్నారు. జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో వుండేలా నిర్మాణాలు చేయాలని కోరారు. ఎంపీ సిఎం రమేష్ ఈ ఏడాది కాలంలో జిల్లా అభివృద్ధికి చేసిన కృషి, తెచ్చిన నిధులు ఏమీ లేవని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే సిపిఎం ప్రజా పోరాటాలను చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గనిశెట్టి సత్యనారాయణ, గంటా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పంచకర్ల జన్మదిన వేడుకలు

పలు సేవా కార్యక్రమాల నిర్వహణ

అనాథ ఆశ్రమానికి నిత్యావసర సరుకులు అందిస్తున్న జనసేన నేతలు

ప్రజాశక్తి-సబ్బవరం

పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని జనసేన పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. గొట్టివాడలో జనరేషన్ యువ అనాథ ఆశ్రమంలోని పిల్లలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నేతలు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్ బాబు పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గండి దుర్గాప్రసాద్, బైలపూడి దేముడు బాబు, బంతికోళ్ల పద్మ, గొర్లి కుమార్ స్వామి, పల్లా రమణ, సబ్బవరపు రమణ, మామిడి శంకర్రావు, మామిడి కొండాజీ, టి.శేఖర్, జెట్టి ప్రసాద్, పల్లి మంగరాజు, బొండా శివరాం, బగ్గు ఈశ్వరరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరవాడ మండలంలో...

పరవాడ : మండల కేంద్రం పరవాడ పైడిమాంబ కళ్యాణ మండపంలో పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు జన్మదినం వేడుకలు శుక్రవారం కూటమి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల హత్యకు గురైన ముత్యాలమ్మ పాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త కుటుంబానికి ఆయన ఇద్దరు ఆడపిల్లల సంరక్షణకై రూ.6.75 లక్షలు ధన సహాయం చేశారు. ఈ మొత్తంలో రూ.2 లక్షలు శాసనసభ్యులు పంచకర్ల సొంత నిధులు నుండి ఇవ్వడం జరిగింది. పరవాడ బాయ్స్ హాస్టల్ పిల్లల అవసరాలు నిమిత్తం ఐదు ఫ్యాన్లు, బాలికల హాస్టల్‌కు ఐదు ఫ్యాన్లు అందించారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రసాదరావు, పైల జగన్నాధరావు, మాసవరపు అప్పలనాయుడు, జనసేన మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, సిరపరపు అప్పలనాయుడు, కన్నూరు వెంకటరమణ, మోటూరు సన్యాసినాయుడు, వియ్యపు చిన్న, బుగుడి రామగోవిందరావు, అట్లా సన్యాసప్పారావు, కరణం నర్సింగరావు, వెన్నెల నరసింహారావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో...

నర్సీపట్నం టౌన్ : పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు జన్మదిన వేడుకలు సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో జనసేన నాయకులు పూడి చక్రవర్తి, పంచాద హరినాథ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ చేశారు. దీనిని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, నాయకులు గండెం దొరబాబు, యర్రంశెట్టి పాపారావు, రేగుబళ్ల శివ, పసుపులేటి అప్పలనాయుడు, సత్యప్రసాద్, ప్రవీణ్, నాగమణి పాల్గొన్నారు.

ముత్యాలమ్మపాలెంలో హత్యకు గురైన జనసేన కార్యకర్త మైలపల్లి బంగార్రాజు ఇద్దరు కుమార్తెలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న పంచకర్ల ప్రసాద్ తదితరులు

నరవలో..

గోపాలపట్నం : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జన్మదినం సందర్భంగా జివిఎంసి 88వ వార్డు నరవ గ్రామంలోని ఆరాధన చిల్డ్రన్ హోం చిన్నారులకు జనసేన వార్డు అధ్యక్షుడు ఒబ్బిన శ్రీకాంత్ జనార్దన్ ఆధ్వర్యాన అన్నదానం చేపట్టారు. చిన్నారుల మధ్య పంచకర్ల పేరిట కేకు కట్ చేశారు. చిన్నారులతోపాటు జనసేన కార్యకర్తలు నాయకులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గవర సత్తిబాబు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న అప్పారావు తదితరులు

కిక్ బాక్సింగ్ టోర్నమెంట్

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఉత్తరాంధ్ర కిక్ బాక్సింగ్ ఎమ్మెల్యే కప్ టోర్నమెంట్ జరిగింది. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌ను బలిరెడ్డి అప్పారావు, పార్టీ జిల్లా కార్యదర్శి ఇందల రమణ ప్రారంభించారు. అనంతరం విజేతలకు బలిరెడ్డి అప్పారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు కర్రి కనకరాజు నాయకులు గండి దుర్గాప్రసాద్, ఎంపిటిసి బయలుపూడి దేముడు బాబు, సింగంపల్లి శ్రీనివాసరావు, నారపాడు కొండాజీ, మామిడి శంకర్రావు, బంతి కోళ్ల పద్మ, గొర్లి కుమార్, పల్లా రమణ, సబ్బవరపు రమణ, బోకం స్వామినాయుడు, టి.శేఖర్, కొల్లి కృష్ణ, జెట్టి ప్రసాద్, నీటిపల్లి దేవుడు (కొండబాబు), పల్లి మంగరాజు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న విద్యార్థులు

'తల్లికి వందనం' వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి-యలమంచిలి : తల్లికి వందనం పథకం నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన ఎలమంచిలిలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన విడుదల చేస్తామని చెప్పి జులై 5వ తేదీ నాడు విడుదల చేస్తామని సరికాదన్నారు. గత సంవత్సరం ఇవ్వాల్సిన తల్లికి వందనం డబ్బులు ఈ సంవత్సరం అడ్మిషన్స్‌తో లింక్ ఎందుకని ప్రశ్నించారు. బడుల అభివృద్ధి పేరుతో రూ.2,000 కోత విధించడం సరికాదని, ట్రాక్టర్, టాటా మ్యాజిక్ లాంటి వాహనాలు ఉన్న వారికి ఈ పథకం వర్తింపజేయకపోవడం దారుణమన్నారు. అలాగే ఫీజు రీయింబర్స్మెంట్‌కు లింక్ పెట్టవద్దని, కరెంటు బిల్ 300 యూనిట్లు వినియోగిస్తే పథకం నిలిపివేత సరికాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె మణికంఠ, రూప, సాయి, దినేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని 16న ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి : అంగన్వాడీ వర్కర్స్ పిల్లలకు తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ జూన్ 16న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగశేషు, జిల్లా అధ్యక్షురాలు ఎం దుర్గారాణి పిలుపునిచ్చారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్లందరూ పేద కుటుంబాలకు చెందినవారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు ఐదేళ్లగా పెరగలేదని తెలిపారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు స్కీం వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, గ్రాట్యుటీ ఇస్తామని వాగ్దానం చేసిన గుర్తు చేశారు. రూ.12 వేలలోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు, తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, అంగన్వాడీ వర్కర్లకు రూ.11,500, హెల్పర్స్, మినీ వర్కర్స్‌కు రూ.7000 గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని, అందువల్ల అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగులని తిరస్కరిస్తున్నారని, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేయాలని అడిగితే ప్రభుత్వ ఉద్యోగులు కాదని చెబుతున్నారని, ఎదెక్కడి ద్వంద్వ నీతి అని ప్రశ్నించారు. జూన్ 16వ తేదీ కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాకు జిల్లాలోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మామ నుండి కాపాడాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : పిల్లనిచ్చిన మామ తనపై దాడి చేస్తూ తనని చంపాలని చూస్తున్నారని, ఆయన నుండి తనను కాపాలని మండలంలోని మల్లం గ్రామానికి చెందిన వాయిబోయిన గంగరాజు చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజుకు ఫిర్యాదు చేశారు. మల్లం గ్రామానికి చెందిన బర్నికాల రాము కుమార్తె సాయికుమారితో తనకు ఐదేళ్ల క్రితం వివాహం జరిగిందని, తరచూ తన భార్య గొడవలు పడుతూ పుట్టింటికి వెళ్ళిపోయిందని తెలిపారు. తాను కూలీ పనులు చేసుకుంటూ పక్షవాతంతో మంచానికే పరిమితమై ఉన్న తండ్రిని పోషించుకుంటున్నాని పేర్కొన్నారు. తన పేరుతో రెండు ఎకరాలు జీడీ తోట, అర ఎకరం పంట భూమి ఉందని, ఆ మొత్తం భూమిని తన కుమార్తె పేరున రాయాలని తరచూ తన మామ రాము దాడులు చేస్తున్నారని తెలిపారు. గతంలో మాస్కులు వేసుకొని వచ్చి జీడీ తోటలో తనను చంపాలని ప్రయత్నించి తీవ్రంగా గాయపరిచారని, దీనిపై బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. తనను చంపి తన పేరున గల భూమిని ఆయన కూతురు పేరున మార్చుకుంటానని తన మామ బెదిరింపులకు దిగుతున్నారని, తన మామ నుండి తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మల్లం మాజీ సర్పంచ్ గోలగాన రాజారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావును సత్కరిస్తున్న పంచాయతీ వార్డు సభ్యులు

పంచాయతీ ఇఒగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం పంచాయతీ ఈవోగా కె.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సబ్బవరం పంచాయతీ నుండి శ్రీనివాసరావు బదిలీపై చోడవరం రాగా ఇక్కడ ఇన్‌ఛార్జి ఈవోగా పనిచేసిన నారాయణరావు మండలంలోని రాయపరాజుపేట పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించనున్నారు. చోడవరం ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీలో పారిశుద్ధ్యం, మంచినీటికి తగు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును పలువురు పంచాయతీ వార్డు సభ్యులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఓరుగంటి నాగమణి నెహ్రూ, తానవరపు శ్రీనివాసరావు, కందర్ప శంకర్, గూనూరు రాజు, అల్లాడ భవాని పాల్గొన్నారు.

అనకాపల్లిలో గౌరీ కల్యాణ మండపం

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి పట్టణంలోని గవర సామాజిక తరగతి వారు ఎక్కువ ఉన్న ప్రాంతంలో గౌరీ కల్యాణ మండపం నిర్మించాలని ఎపి రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర అధికారులకు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో శుక్రవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ బోర్డు సమావేశం చైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర బీసీ కమిషన్ ఈడి ఉమాదేవి, ఆఫీసర్ రఘుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణాలు, ఆదరణ-2 లబ్ధిదారుల ఎంపిక వెంటనే చేసి వాటిని అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు వేగి పరమేష్, పొలమరశెట్టి నాగేశ్వరరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేడ శ్రీనివాసరావు, మళ్ళ గణేష్, ఆళ్ల మంగరాజు, విల్లూరి హరి, మళ్ళ రవికుమార్, బొడ్డేడ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులకు విత్తనమే కీలకం

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రతి పంటలోనూ అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన విత్తనమే కీలకమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ సిహెచ్ ముకుంద రావు తెలిపారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో శుక్రవారం నిర్వహించిన ఖరీఫ్ విత్తన దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విత్తనం ప్రాముఖ్యత, అధిక దిగుబడులనిచ్చే విత్తనం ఎంపికలో మెళకువలు తెలియజేశారు. చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.ఆదిలక్ష్మి, డాక్టర్ పివి పద్మావతి, డాక్టర్ కె.వి రమణమూర్తి, డాక్టర్ సి.హెచ్ రామలక్ష్మి, డాక్టర్ బి.భవాని పలు అంశాలపై మాట్లాడారు. డాక్టర్ డి.ఉమామహేశ్వరరావు సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో 40 మంది రైతులకు వరి, కంది విత్తనాలను, జీవన ఎరువులను అందజేశారు.

ఎన్‌హెచ్‌ఎం వర్కర్లను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : వైద్య ఆరోగ్యశాఖలో శాఖలో పనిచేస్తున్న కంటిన్యూటీ వర్కర్లను రెగ్యులర్ చేయాలని శుక్రవారం ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలాజీకి వినతి పత్రం అందజేశారు. మిగిలిన సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు జగదీష్, రామకృష్ణ, పెంటయ్య, సూరి అప్పారావు, శేషు, లక్ష్మి వర్కర్స్ పాల్గొన్నారు.

రాయితీపై పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని నారపాడు పంచాయితీ రైతు సేవా కేంద్రంలో 50 శాతం రాయితీపై పశువుల దాణాను ఆరిపాక పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్ స్వర్ణలత పంపిణీ చేశారు. 50 కేజీలు పశు దాణా బస్తాలు 209 పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నారపాడు సర్పంచ్ మామిడి శంకర్రావు, కో ఆప్షన్ మెంబర్ గొర్లి నూకరాజు, నాయకులు కోరుపోలు గోవింద, జెవిఓ కె.రమణారావు, ఏహెచ్ఏ కె.లక్ష్మణరావు, పాడి రైతులు పాల్గొన్నారు.

కూటమి ఏడాది పాలన సంబరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కె కోటపాడులో టిడిపి మాజీ అధ్యక్షుడు ఇంజరపు బ్రహ్మాజీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు. నాయకులు సాతివిల్లి వాసు, వెదురుపర్తి వెంకటరావు, భూపతి అప్పలరాజు, పండూరు రాజు, కాసులు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి

గోవాడ సుగర్స్ ఎమ్‌డికి రైతు సంఘం, సిఐటియు వినతి

ప్రజాశక్తి-చోడవరం
గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులకు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎపి రైతు సంఘం, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నూతనంగా ఫ్యాక్టరీ ఎమ్‌డిగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావును ఆయా సంఘాల నాయకులు శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వీ నాయుడు, సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024-25 సీజన్లో అనేక ఒడిదుడుకుల మధ్య ఫ్యాక్టరీ నడవడంతో వచ్చే సీజన్లో ఫ్యాక్టరీ నడుస్తుందో లేదోనని రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతుందని, దీనికి బలం చేకూర్చే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యం కూడా ఇప్పటి వరకు వచ్చే సీజన్‌కు సంబంధించి ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదని పేర్కొన్నారు. 2023-24 సీజన్లో సుమారు రూ.5 కోట్లు, 2024-25 సీజన్‌కు రూ.27 కోట్లు మొత్తం రూ.32 కోట్ల వరకు రైతులకు చెల్లించాల్సి ఉందని, కార్మికులకు కూడా 4 నెలల జీతాలు బకాయి ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఫ్యాక్టరీ భవిష్యత్‌పై యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే రైతులకు భరోసా ఇచ్చే విధంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు చెరకు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు వంటివి వెంటనే సరఫరా చేయాలని కోరారు. ఓవరాయిలింగ్ పనులకు తగిన నిధులను మంజూరు చేసి ఫ్యాక్టరీ నడిచేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఫ్యాక్టరీ ఆధునికీకరణకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

సుగర్ ఫ్యాక్టరీ ఎమ్‌డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

తుమ్మపాల ఫ్యాక్టరీ ఆస్తులను కాజేసే కుట్రను అడ్డుకుంటాం

ప్రజాశక్తి-అనకాపల్లి : రైతుల సొమ్ముతో ఏర్పాటు చేసిన తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను కాజేసే కుట్రను అడ్డుకుంటామని రైతు సంఘాల నేతలు స్పష్టం చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ 13,500 మంది ఫ్యాక్టరీ వాటాదారుల ప్రయోజనాలను మంట కలిపి కేవలం కొంతమంది పెద్దలకు ఏపీఐఐసి ద్వారా ఫ్యాక్టరీ ఆస్తులు కట్టబెట్టే ప్రభుత్వ చర్యలను సహించేది లేదని మండిపడ్డారు. కోట్లాది రూపాయల యంత్ర పరికరాలను మాయం చేయడం వెనక ఫ్యాక్టరీ యాజమాన్యం హస్తముందని ఆరోపించారు. గతంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తదితరులు ఫ్యాక్టరీని పునరుద్ధరించి రైతులకు కార్మికులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని మరచి ఫ్యాక్టరీని ఎవరికో అప్పగిస్తామని సహించేది లేదని సిపిఐ నాయకులు కోరిబిల్లి శంకర్రావు హెచ్చరించారు. దీనిపై హైకోర్టును ఆశ్రయిస్తామని యువరైతు గొర్లి శ్యామ్ అన్నారు. సమావేశంలో మాజీ కార్మిక నేత ఏవి నూకేశ్వరరావు, రైతు నాయకులు గండి నాయనబాబు, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంట కాలువల పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల ఛానల్ సిస్టం పంట కాలువల పూడికతీత పనులను శుక్రవారం టిడిపి మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు(బాబి), ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ శారదా నదిపై గ్రోయిన్ల పూడిక తీత పనులకు ఎమ్మెల్యే కొణతాల, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాలతో నియోజకవర్గంలోని నీటి సంఘాలకు రూ.2.28 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. తుమ్మపాల ఛానెల్‌కు రూ.10 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మపాల నీటి సంఘం చైర్మన్ పీలా సీతారామ్, కూటమి నాయకులు ఆడారి గోవిందరావు, కొణతాల రమణ బాబు, పీలా విశ్వేశ్వరరావు, పీలా తాతు నాయుడు, పెతకం శెట్టి బలరామస్వామి, వియ్యపు సింహాచలం యాదవ్, వైస్ చైర్మన్ చొప్పా రమణ, కరణం సోమునాయుడు, అల్లం అప్పారావు, చదరం రామరాజు, సూరిశెట్టి శివ ప్రసాద్, అచ్చియ్యమ్మ, చదరం నాయుడు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి- సబ్బవరం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నాగేశ్వరరావు అన్నారు. ఎపి బార్ కౌన్సిల్, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న లీగల్ ఓరియంటేషన్ కార్యక్రమం రెండవ రోజు సదస్సుకు ముఖ్య అతిథిగా జస్టిస్ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దగ్గర మొక్కను నాటారు. కార్యక్రమంలో వర్సిటీ విసి ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాష్‌రావు, రిజిస్ట్రార్ విశ్వ చంద్రనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ గౌరవాధ్యక్షులుగా సన్యాసిరావు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కె.కోటపాడు టౌన్ గౌరవాధ్యక్షులుగా స్థానిక విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి కణితి సన్యాసిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం రాత్రి స్థానిక ఎస్సీ కాలనీలో మాదిగ ఉద్యోగుల సంఘం ప్రచార కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నిమిడితల్లి దేముడు, ఉపాధ్యక్షులుగా నిమిడితల్లి అప్పారావు, కార్యదర్శిగా కణితి శ్రీను, కోశాధికారిగా కణితి రమణ, డైరెక్టర్లుగా కణితి ఈశ్వరరావు గోవిందా పొట్నూరి కామరాజు, కణితి అప్పల నరసమ్మ ఎన్నికయ్యారు.

అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు బయోమెట్రిక్ వేయాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారులు తప్పనిసరిగా బయోమెట్రిక్ రైతుసేవ కేంద్రాల్లో వేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పెట్టుబడి సాయం జూన్ 21వ తేదీన మొదటి విడతగా పీఎం కిసాన్ 2000తో కలిపి 7000 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో అర్హులైన రైతుల జాబితాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ సిబ్బంది వద్ద రైతులు బయోమెట్రిక్‌ను వేసుకోవాలని కోరారు.

శ్రీభరత్, గండి బాబ్జిలను కలిసిన శాప్ డైరెక్టర్

ప్రజాశక్తి-సబ్బవరం : శాప్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు) శుక్రవారం విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జిలను మర్యాదపూర్వకంగా వారి నివాసాలకు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వారిని బుచ్చిరాజు సత్కరించారు. మాజీ ఎంపీపీ గండి దేముడు, కోరాడ శ్రీనివాసరావు, వాకాడ కనకరాజు పాల్గొన్నారు.

'తల్లికి వందనం'పై వైసిపి తప్పుడు ప్రచారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : తల్లికి వందనం పథకంపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం సరికాదని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. అచ్యుతాపురంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ జగన్ పాలలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి అమలు చేయగా, కూటమి పాలనలో 67.27 లక్షల మందికి తల్లికి వందనం పథకం వర్తింపజేసినట్లు చెప్పారు.

సుగర్స్ ఎమ్‌డిగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఎమ్‌డిగా ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఏటికొప్పాక సూపర్ ఫ్యాక్టరీ ఎమ్‌డిగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు బదిలీపై ఇక్కడికి రాగా ఇక్కడ పనిచేస్తున్న వి సన్యాసిరాయుడు విజయనగరం జిల్లా భీమసింగి ఫ్యాక్టరీకి బదిలీ అయ్యారు. నూతన ఎమ్‌డి వెంకటేశ్వర మాట్లాడుతూ వచ్చే సీజన్ క్రషింగ్ సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల కృషి చేస్తామని అందుకు రైతులు, కార్మికులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కె.భాస్కర్‌రావు, రాముసాయుడు ఎమ్‌డిని కలిశారు.

టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. ప్రజల నుండి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ), నాయకులు పోలారపు త్రినాధ్, మోయ్య నూకరాజు, బండారు రామారావు, పెద్దిశెట్టి శంకర్ రావు, పీలా లోకేష్, సింహాచలం యాదవ్, సత్తిబాబు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని చింతలపాలెం, నర్సింగిబిల్లి, జె.తుని, అచ్చర్ల అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి శుక్రవారం సందర్శించారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. వారికిచ్చే న్యూట్రీకిట్స్, టేక్ హోమ్ రేషన్ సద్వినియోగపర్చుకోమని సూచించారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు వంశీ ప్రియా, సుచిత్ర, ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం సెక్షన్, నరసింగపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని వల్ల నరసింగపల్లి, జె.తుని, ఎన్‌జి పాలెం, త్రిపురవానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమ్మదలపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, యేనుగుతుని, చిన్న యెనుగుతుని, జి.భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

హోండా షోరూం వైఖరిపై ముఠా కార్మికుల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : కూలి రేట్ల విషయంలో హోండా షోరూమ్ వైఖరిపై ముఠా కార్మికులు సిఐటియు ఆధ్వర్యాన శుక్రవారం నిరసన తెలిపారు. అనకాపల్లి బైపాస్ రోడ్‌లోని హోండా షోరూం యాజమాన్యం దిగుమతి చేసుకున్న గ్రానైట్ పలకల అన్‌లోడ్‌కు టన్నుకు రూ.450 ఇవ్వాలని ముఠా కార్మికులు కోరగా, యాజమాన్యం రూ.250 మాత్రమే ఇస్తామని చెప్పింది. రూ.250 కన్నా ఇచ్చేది లేదని తేల్చి చెప్పడంతో ముఠా కార్మికులు అంగీకరించలేదు. దీంతో యాజమాన్యం ప్రైవేటు కూలీల చేత దింపేందుకు సిద్ధపడగా, ముఠా కార్మిక సంఘం సిఐటియు నాయకులను సంప్రదించి వారి ఆధ్వర్యాన నిరసన చేపట్టారు. తమ పరిధిలో వేరే కార్మికుల చేత పనిచేయడం ఏమిటని హోండా షోరూం యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింపజేశారు. టన్నుకు రూ.280 ఇచ్చేందుకు షోరూం యాజమాన్యం అంగీకరించడంతో కార్మికులు శాంతించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ శంకర్రావు, గంట శ్రీరామ్, వివి శ్రీనివాసరావు, ముఠా సంఘం అధ్యక్షులు మంద రాము తదితరులు పాల్గొన్నారు.

లారీని అడ్డగించిన నిరసన తెలుపుతున్న ముఠా కార్మికులు

సాగు భూములకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో రాజయ్యపేటలో ఏపీఐఐసి సేకరించిన సాగు, దేవుని మాన్యం భూములకు వెంటనే పరిహారం చెల్లించాలని పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి మండల కన్వీనర్ వెంకటేష్ కోరారు. గ్రామ నాయకులు, సాగుదారులతో కలిసి శుక్రవారం తహసిల్దార్ నరసింహ మూర్తికి వినతిపత్రం అందజేశారు. రాజయ్యపేటలో సర్వే నెంబర్ 293లో 4.95 ఎకరాలు, నూకాలమ్మ మాన్యం కు చెందిన సర్వే నెంబర్ 296/1 లో 4.16 ఎకరాలు భూమిని పరిశ్రమలు ఏర్పాటు కోసం ఏపీఐఐసీ అధికారులు సేకరించడం జరిగిందన్నారు. ఈ భూములకు ఎటువంటి పరిహారం చెల్లించకుండా పనులు చేపడుతున్నారని, సంబంధం చిన భూములకు, భూముల్లో ఉన్న చెట్లకు పరిహారం చెల్లించిన తర్వాతే చెట్లను తొలగించాలని, అప్పటివరకు తొలగించవద్దని కోరుతూ వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పూజారి పిక్కి దేముడు, పూజారి పిక్కి తాతీలు, వాసపల్లి శివాజీ, సిరిపల్లి అప్పలరాజు, స్వామి, సత్తియ్య పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న బాధితులు

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

బుచ్చయ్యపేటలో పుస్తకాలు ఇస్తున్న సర్పంచ్ శ్రీను

ప్రజాశ-బుచ్చయ్యపేట : మండలంలోని కేపీ అగ్రహారం ఎంపి యుపి స్కూల్లో ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, స్కూల్ కమిటీ చైర్మన్ పినిశెట్టి మాణిక్యం (గాంధీ) శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమం హెచ్ఎం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలో పెదబోదుగల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను అందజేశారు. గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషాబేగం, హైస్కూల్ హెచ్.ఎమ్ కే.జయశ్రీ చేతులమీదుగా శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని పాఠశాలకు ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. సన్నబియ్యంతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బషీర్, బి.లక్ష్మణరావు, ఇమామ్ హుస్సేన్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రావికమతం: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ను సర్పంచ్ గెంజి మంగ మోదినాయుడు, పాఠశాల చైర్మన్ భూసాల అప్పారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బంటు సత్యారావు, వేపాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫోటో 2 విదర్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, చైర్మన్

సీతమ్మధార: విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి వచ్చి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని 25 వ వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆదేశాలతో మధురానగర్ జీవిఎంసి ఉన్నత పాఠశాలపాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు లక్ష్మీ నరస, నాగ జ్యోతికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గోవింద్

వీధి రోడ్లు అధ్వానం

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలో ఎ.ఎల్.పురంలో గొల్లవీధి, ఎస్సీ కాలనీ రోడ్డు గోతులమయంగా మారి అధ్వాన్నంగా తయారైంది. జాతీయ రహదారి నిర్మాణ పనులకు భారీ వాహనాలు ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగించాయి. దీంతో పలు చోట్ల రోడ్డు కుంగి పోయింది. జాతీయ రహదారి నిర్మాణం పూర్తయినప్పటికీ, సాధారణ ప్రయాణికులు వాహనాల రాకపోకల రద్దీ తగ్గలేదు. దూర ప్రాంతాల నుంచి వాహనాలపై వచ్చే వారు తొందరగా హైవే రోడ్డు చేరుకునేందుకు వీధి గుండానే వెళ్తున్నారు. ఆ ధాటికి రోడ్డంతా గోతులు ఏర్పడ్డాయి. దీనికి తోడుగా వీధి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డు పై గోతుల్లోకి చేరి చెరువును తలపిస్తుంది. కాలినడకన ప్రయాణించే రైతులు, ఉపాధి కూలీలు, శివాలయానికి వెళ్లే భక్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఆ వీధి ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా ఉన్న రోడ్డు

యోగాంధ్రను విజయవంతం చేయాలి

నక్కపల్లిలో మాట్లాడుతున్న ఎంపిడిఒ సీతారామరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి:యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల ఈనెల 14న శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రోటోకాల్ యోగాసనాల కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో డీ.సీతారామరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా డేను విశాఖ కేంద్రంగా ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతోందన్నారు. ఇప్పటికే ప్రోటోకాల్ ఆసనాలపై శిక్షణ పొందిన వారందరితో ఆయా గ్రామాల్లో శనివారం ఉదయం ఏకకాలంలో డెమో ఇవ్వాలని సూచించారు.

అనకాపల్లి : ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు యోగా నేర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిఇఒ ఆధ్వర్యంలో జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ కె.లావణ్య సహకారంతో శుక్రవారం స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో 800 మంది విద్యార్థులతో విద్యార్థుల థీమ్ యోగాంధ్ర -2025 కార్యక్రమం ఉదయం 7 నుండి 9 గంటల వరకు నిర్వహించారు. యోగా గురువు దొరమ్మ నాయుడు, బి అప్పారావు విద్యార్థులతో యోగా శిక్షణ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ అప్పారావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మోటూరు నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి కెఎం.నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు పి.కమల, డివిఎస్.కె నాయుడు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరిలోవ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న ఆర్‌కె బీచ్‌లో నిర్వహించే కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంత చేయాలని 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం వార్డు టిడిపి అధ్యక్షుడు పొత్రకండ ధర్మారావు ఆధ్వర్యంలో వార్డులోని పలు కాలనీల్లో యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యల్లమిల్లి సురేష్, తురకపూడి బాలస్వామి, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, వడిశెల శ్రీను, జనసేన నాయకులు నీలి పైడిరాజు పాల్గొన్నారు.

పద్మనాభం: యోగాంధ్రను విజయవంతం చేసే బాధ్యత అందరిదని మండల ప్రత్యేకాధికారి., డిప్యూటీ కలెక్టర్ కె జ్ఞానవేణి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల,గ్రామ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె ఆనందరావు ఎంపిడిఒ ఎం.విజయ్‌కుమార్, ఎఒ బి.వెంకటాచలం, పశువైద్యాధికారి డాక్టర్ మహేష్, మండలి వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరు హరీష్, విద్యుత్ శాఖ ఎఇఇ జగన్మోహనరావు పాల్గొన్నారు.

అధికారుల బదిలీ

ప్రజాశక్తి-రావికమతం:రావికమతం మండలంలో పలువురు అధికారులు బదిలీ అయ్యారు. తహసిల్దారు బి. వెంకటరమణ, రిసర్వే డీ.టీ నానాజీ, ఎంఆర్ఐ సతీష్, అటెండర్ వెంకట్ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారిని రూప, వేరువేరు మండలాలకు బదిలీ అయ్యారు. తహసిల్దార్‌ను మాకవరపాలెం, రీసర్వే డీ.టీ ను ఎలమంచిలి, ఎమ్మార్వై సతీష్ ను అనకాపల్లి జిల్లా కేంద్రానికి అటెండర్ వెంకటలక్ష్మి రోలుగుంట మండలం, వ్యవసాయ అధికారిని చోడవరం మండలానికి బదిలీ అయ్యారు.

పాయకరావుపేట:పాయకరావుపేట మేజర్ పంచాయతీ కార్యదర్శిగా ఎవిఎస్ లవరాజు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బుచ్చయ్యపేట మండలం వడ్డాది మేజర్ పంచాయతీ నుంచి బదిలీపై వచ్చిన లవరాజు గతంలో ఇక్కడ పంచాయతీ కార్యదర్శిగా కొంతకాలం పనిచేశారు. పాయకరావుపేట మండల డిప్యూటీ ఎంపిడిఓగా కుంచా డేవిడ్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకూ జి.మాడుగుల మండలంలో పనిచేసిన డేవిడ్ ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా పాయకరావుపేట మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ ఇక్కడ డిప్యూటీ ఎంపిడిఓగా పని చేసిన చక్కా చంద్రశేఖరావు చీడికాడ మండల డిప్యూటీ ఎంపిడిఓగా బదిలీ అయ్యారు.

పరిశీలిస్తున్న కార్యదర్శి

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -రావికమతం:మండలంలో కవగుంట గ్రామంలో సిసి రోడ్డుపై పూడిక పోయిన మట్టి, పిచ్చి మొక్కలు తొలగించడం జరిగిందని సర్పంచ్ దాసరి కుమారి, పంచాయతీ కార్యదర్శి రాజబాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వీధులు పరిశుభ్రంగా ఉండాలన్న ఉద్దేశంతో క్లీనింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోడ్డు పక్కనుంచి కచ్చా డ్రైన్ ఏర్పాటు చేయాలని, మట్టి, పిచ్చి మొక్కలు రాకుండా పూర్తిగా తొలగించాలన్న గ్రామస్తుల కోరిక మేరకు తక్షణమే స్పందించి ఈ పనులు చేపట్టామని తెలిపారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి -చీడికాడ:మండలంలోని జి కొత్తపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్త వేరు చేయు విధాన పద్ధతులను పరిశీలించారు. అనంతరం సచివాలయం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. యోగాంద్రను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి గోపి, వెటర్నరీ అసిస్టెంట్ అర్జునమూర్తి పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి -పాడేరు: స్థానిక మెడికల్ కళాశాలలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఎంబిబిఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా, ప్రిన్సిపల్ హేమలత పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానంతో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.

ఫణిరామ్‌కు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ:జీవీఎంసీ డిడివోగా ఎం.వీ.డి ఫణి రామ్ శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ ఈనెల 24వ తేదీ వరకు వ్యక్తిగత కారణాలతో ఆర్జిత సెలవు లో ఉన్నందున ఆయన నిర్వహిస్తున్న డి డి వో బాధ్యతలను జీవీఎంసీ లో డిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఎం.వి. డి.ఫణి రామ్ ను జీవీఎంసీ డి. డి.ఓగా పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఫైనాన్స్) బాధ్యతలను జీవీఎంసీ అదనపు కమిషనర్ జనరల్ డి.వి రమణమూర్తికి బాధ్యతలను అప్పగించినట్లు ఉత్తర్వులలో కమిషనర్ పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఫణిరామ్

బ్యాంకు ఖాతాలను ఎన్‌పిసిఐతో అనుసంధానం చేయండి

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ:విశాఖపట్నం జిల్లాలో 9,10 ఇంటర్మీడియట్ చదువుతున్న షెడ్యూల్ కులముల విద్యార్థిని, విద్యార్థులు తల్లికివందనం స్కాలర్షిప్ పొందేందుకు బ్యాంకు లేదా పోస్టల్ ఖాతాలను ఎన్పీసీఐతో అనుసంధానం చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుల కే.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి నుండి ఎనిమిది తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లుల అకౌంట్లలో ఇప్పటికే తల్లికి వందనం డబ్బులు జమ చేయబడ్డాయని, గ్రామ, వార్డు సచివాలయంలో లేదా వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ను, వార్డ్ ఎడ్యుకేషనల్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 14వ తేదీ శనివారం గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టల్ డిపార్ట్మెంట్ ఎన్పీసీఐ అనుసంధానంకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నారని, వెంటనే అనుసంధానం చేసుకోవాలని ఆయన సూచించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్లు, విద్యార్థులు

పాఠశాలలో ప్రవేశాలకు ప్రచారం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని జోగంపేట జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం జోగంపేటలో అడ్మిషన్ క్యాంపియన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను జాయిన్ చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని, ఉత్తమ ఉపాధ్యాయులు కూడా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమి ఏడాది పాలనలో..

విశాఖకు పెద్దగా ఒరిగిందేమీ లేదు

-ప్రజలపై విపరీత భారాలు
- హామీలకు విరుద్ధపాలన
-'ఉక్కు'పై మాట తప్పిన వైనం
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి ఏడాది పాలనలో విశాఖ ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని, డబుల్ ఇంజిన్ సర్కారు పాలనలో స్థానిక ప్రజలపై భారాలు కొనసాగుతున్నాయని, హామీలకు విరుద్ధంగా పాలన సాగుతోందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు విమర్శించారు. శుక్రవారం జగదాంబ దరి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, వి.కృష్ణారావులతో కలిసి ఆయన మాట్లాడారు. అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదంలో మృతిచెందిన వారికి సిపిఎం విశాఖ జిల్లా కమిటీ శ్రద్ధాంజలి ఘటిస్తోందన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు.

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కును కాపాడతామని చెప్పి మాటతప్పిందన్నారు. కేంద్రం చెప్పుచేతల్లో నడుస్తూ ప్లాంట్ ప్రైవేటీకరణకు అండగా నిలుస్తోందన్నారు. ప్లాంట్‌లో కార్మికులు ఎక్కువైపోయారని ప్రజలకు చెప్పి ఉత్పత్తిలో కీలకమైన నాలుగు వేల మంది కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా, అన్యాయంగా తొలగించారన్నారు. వారి స్థానంలో నైపుణ్యంలేని కొత్త కార్మికులను వేసుకోవడాన్ని తప్పుబట్టారు. రూ.11440 కోట్లు ప్యాకేజీ ఇచ్చి ప్లాంట్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయనివ్వలేదన్నారు. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్‌ను 2014లో ప్రకటించారని, డిపిఆర్ ఆమోదం పొందిందని, అయితే, ఇంతవరకూ దీనిపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేకపోయిందని విమర్శించారు.

మాట్లాడుతున్న జగ్గునాయుడు, చిత్రంలో గంగారావు, కుమార్, కృష్ణారావు

అధికారంలోకి వస్తే ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను రద్దు చేస్తామన్నారని, తీరా అధికారం చేపట్టాక 15 శాతం పన్ను పెంచేశారని అన్నారు. ప్లాన్ లేని ఇళ్లను రీసర్వే చేసి మరో 20 శాతం పెంచడానికి సిద్ధపడటమంటే గత ప్రభుత్వానికీ, ఈ ప్రభుత్వానికీ తేడా ఏముందని ప్రశ్నించారు. నాడు విద్యుత్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పి, అధికారంలోకి వచ్చాక అవే స్మార్ట్‌మీటర్లు బిగించడానికి, అదనపు ఛార్జీల వసూలుకు పూనుకున్నారన్నారు. ఇళ్లు లేని పేదలకు టిడ్కో ఇళ్లు, రెండు సెంట్ల భూమి ఇస్తామని చెప్పిన మాటకు ఇంతవరకూ అతీగతీలేదన్నారు. ఊరూ పేరూ లేని ఉర్సాలాంటి కంపెనీలకు అభివృద్ధి, ఉపాధికల్పన పేరుతో వందల ఎకరాల భూములు కేటాయిస్తున్నారని తెలిపారు. ఇది గత ప్రభుత్వ అడుగుజాడల్లో నడవడం కాదా? అని ప్రశ్నించారు. పేదల ఇళ్లకు పట్టాలు ఇస్తామని జిఒ నెంబర్ 30 తెచ్చారని, నేడు అర్హులకు పట్టాలు ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. తక్షణమే ఆ జిఒ ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలని, 2024 వరకు ఉన్న ఆధారాలను పరిగణలోకి తీసుకొని పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు మున్సిపల్, ఆశ, అంగన్‌వాడీ, మిడ్డేమీల్, ఆర్‌పి, విఒఎలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం దారుణమన్నారు. కేంద్రం తెచ్చే లేబర్‌కోడ్స్ అమలుకు పూనుకోవడం ద్రోహమే అవుతుందన్నారు. సింహాచలం పంచగ్రామాల సమస్య, అదానీ గంగవరం పోర్టు, ఫార్మా పరిశ్రమల వల్ల తలెత్తుతున్న కాలుష్య సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం రుషికొండను ధ్వంసం చేస్తే పర్యావరణ పరిరక్షణకు సిపిఎం, వామపక్షాలు, నాడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నేతలు ఆందోళన చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధిలోని కొండలను మైనింగ్ పేరుతో ధ్వంసం చేయడానికి అనుమతులిచ్చిందని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలు, పర్యావరణం గుర్తుకు వచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని ధ్వంసం చేయడం ప్రజలను మోసగించడం కాదా ? అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చాలన్నారు. కూటమి పాలనలో నిర్బంధం, నియంతృత్వం అమలువుతున్నాయన్నారు. ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మెపై ప్రభుత్వ నిర్బంధాన్ని జగ్గునాయుడు ఉదహరించారు. హామీలను అమలు చేయకుంటే ప్రజాపోరాటం తప్పదని హెచ్చరించారు.

అయోమయంలో అన్నదాతలు

-పలు కారణాలతో పూర్తి కాని ఆన్‌లైన్ ప్రక్రియ
-అన్నదాత సుఖీభవపై గుబులు
-రీ సర్వేలో లోపాలే కారణమంటున్న రైతులు

ప్రజాశక్తి -కోటవురట్ల:గత ప్రభుత్వంలో చేసిన సమగ్ర ఈ సర్వే లో జరిగిన లోపాల కారణంగా అన్నదాత సుఖీభవ కు శాపాలుగా మారనున్నాయా? గత ఏడాది అన్నదాత సుఖీభవకు కూటమి ప్రభుత్వం ఎగనామం పెట్టింది. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఉపక్రమించనున్న తరుణంలో రీ సర్వే లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో రీ సర్వే గ్రామ సభలో నిర్వహించిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. దీంతో, అన్నదాత సుఖీభవ పథకానికి ఆన్లైన్ ప్రాసెస్‌లో ఇబ్బందులు తలెత్తుతూ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వే గ్రామాలు మండలంలో 12 ఉండగా ప్రతి గ్రామంలోనూ కూడా రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి ఆన్లైన్ ప్రక్రియ పూర్తికాక పోవడంతో ఆందోళన చెందుతున్నారు.

మండల వ్యాప్తంగా దాదాపు 1500 వరకు వివిధ కారణాల చేత నమోదు కాలేదని సంబంధిత అధికారులు వెల్లడిస్తున్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన అన్నవరం గ్రామంలో ఎనిమిది వందల ఖాతాదారులకు గాను దాదాపు 80 నుంచి 90 వరకు రైతులు ఆన్లైన్ ప్రక్రియ నమోదు కాక పోవడంతో రైతులు ఆందోళన పడుతున్నట్లు రైతు సేవ కేంద్ర సిబ్బంది తెలిపారు. ఇటువంటి సమస్యలు ప్రతి గ్రామంలో ఉండడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి క్షేత్రస్థాయిలో భూమి ఉన్నా ఆన్లైన్లో భూమి చూపించకపోవడం ఒక కారణమైతే ఒక రైతుకే ఒక గ్రామంలో రెండు మూడు ఖాతాలు చూపించడం మరొక కారణం. మరి కొన్ని గ్రామాలలో భూమి తక్కువగా ఉన్నా ఎక్కువగా చూపించడం వంటి కారణాలు ఉన్నట్లు తెలిసింది.ఏది ఏమైనప్పటికీ రీసర్వే లో తలెత్తిన పలు సమస్యలను పరిష్కరించి రైతులకు ఆందోళన నుంచి విముక్తి కలిగించాలని మండల వ్యాప్తంగా రైతులు కోరుకుంటున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

రీ సర్వేలో జరిగిన గ్రామాలతో పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించిన గ్రామాల్లో సమస్యలు ఉన్న మాట వాస్తవమే. వాటిని పొందుపరిచాం. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

తిరుమల బాబు, తహసిల్దార్..

రికార్డుల్లో భూమి లేదంటున్నారు

సర్వేనెంబర్ 262 /3 లో1.86 ఎకరాల డి ఫాం భూమి ఉంది. ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాం. ఇప్పుడు రికార్డులలో భూమి లేదంటున్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించాం. కలెక్టర్ ఆఫీస్ కూడా వెళ్ళాం. సమస్య పరిష్కారం కాలేదు. సమస్యను పరిష్కరించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలి.

కొమ్ము రమణమ్మ, అన్నవరం గ్రామస్తురాలు

ఆన్‌లైన్‌లో భూమి చూపించలేదు

రీసర్వే అనంతరం భూమి ఆన్లైన్ లో చూపించక పోవడంతో అన్నదాత సుఖీభవకు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి కాలేదంటున్నారు, సర్వే నెంబరు 263/3 లో1.33 ఎకరాల డి ఫామ్ భూమి ఉంది, గతంలో జరిగిన రెవెన్యూ గ్రామ సభలో ఇచ్చిన అధికారులు పరిష్కరించలేదు. ఇప్పటికైనా స్పందించాలి.

పెదపూడి కాసులమ్మ అన్నవరం

సమస్యలపై మున్సిపల్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ సురేంద్రకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్య కార్మికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించారు. మున్సిపాల్టీలో పారిశుద్ధ్య కార్మికులపై పని భారం పెరిగిందన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు డ్రైవర్ డ్యూటీలు వేయవద్దని, పెరిగిన జనాభా కు తగిన విధంగా పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. కార్మికులకు సాధారణ సెలవులు ఇవ్వాలని, చెత్త తరలింపు ట్రాక్టర్‌కు కనీసం ముగ్గురు కార్మికులను కేటాయించాలన్నారు. కార్మికులపై మేస్త్రీల బెదిరింపులు, దూషణలు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.నూకరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, యూనియన్ నాయకులు వి.రమణ, రాజు, శ్రీను, లోవ, దేముడు, బాబురావు,అర్జమ్మ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రాన్ని ఇస్తున్న సిఐటియు నేతలు రాజు, కార్మికులు